వైవిధ్యమైన
కడప-అన్నమయ్య వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
సోమవారం 27 అక్టోబర్ 2025

మొంథా తుపాను నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసు శాఖ

కడప, అక్టోబరు 26, ప్రభాతవార్త:

జిల్లాలో మొంథా తుపాను నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధమైంది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేక బలగాలతో బృందాలను ఏర్పాటు చేశారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో మూడు ప్రత్యేక బృందాలతో పాటు ప్రతి పోలీసు సబ్ డివిజనల్‌లో ఒక రెస్క్యూ టీం సిద్ధం చేశారు. సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలకు అవసరమైన లైటింగ్ సామగ్రి, లైఫ్ జాకెట్లు టార్చ్‌లైట్లు, సహాయ చర్యలు నిమిత్తం తాళ్లు, బాటన్‌లతో సంసిద్ధంగా ఉంచారు. నదులు, వాగులు, వంకల పరివాహక ప్రాంతాల్లో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో సహాయక శిబిరాలు, పునరావాస కేంద్రాలు గుర్తించి చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ఉధృతంగా ప్రవహించే నదీ పరివాహక ప్రాంతాల్లో ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రయాణించేందుకు అనువు కాని మార్గాల్లో, నీట మునిగిన రహదారుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి రహదారులను మూసివేయాలని, ఇతర మార్గాల ద్వారా వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నదులు, వాగులు, వంకలు, చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళ్లడం ప్రమాదకరమని దయచేసి ఎవరూ ప్రమాదం కొని తెచ్చుకోవద్దని సూచించారు.

ఉర్దూ ఉపాధ్యాయునికి జాతీయ అవార్డు ప్రధానం

మదనపల్లె, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

ఉర్దూ ఉపాధ్యాయుడు నాదిర్వావలికి జాతీయ అవార్డును అందజేశారు. జిల్లాలోని మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న అబ్దుల్ నాదిర్వావల్లి జాతీయ ఉర్దూ అవార్డును అందు కొన్నారు. ఉర్దూ క్వామీ ఉర్దూశిక్షన్ కర్మచారీ సంఘ్ నేతృత్వంలో విద్యారంగంలో విశే షంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయున్ని గుర్తించి ఈ పురస్కారానికి దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలనుంచి వందమంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. రాష్ట్రం నుంచి మదన పల్లె నియోజకవర్గంకు చెందిన ఉపాధ్యాయుడు అబ్దుల్ నాదిర్వావల్లి ఈ అవార్డుకు ఎం పికయ్యారు. ఆదివారం ఢిల్లీలోని గాలిబ్ అకాడమిలో జరిగిన ది నేషనల్ ఉర్దూ టీచర్ అవార్డు పురస్కారం ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన చౌదరి వాసిల్ అలీ గుర్జర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకొన్నారు. అవార్డుతో పాటు బంగారుపతకం, ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

మంథా" తుఫాను పట్ల

ఎలాంటి భయాందోళన అవసరం లేదు..

జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్

కడప, అక్టోబర్ 26 ప్రభాతవార్త:

"మంథా" తుఫాను వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం కానీ వాటిల్లే అవకాశం లేకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన సహాయక చర్యలు అందించేందుకు అప్రమత్తంగా ఉందని. భయభ్రాంతులను చేసే పుకార్లను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ఆదివారం ఒక ఒక ప్రకటన ద్వా రా జిల్లా ప్రజలకు సూచించారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో మంథా తుఫాన్ ప్రభావం కడప జిల్లాకు కూడా ఉండడంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రాష్ట్ర వాతావరణ విపత్తుల నియంత్రణ శాఖ రెడ్ అలెర్ట్‌ను ప్రకటించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజే స్తూ పలు హెచ్చరికలను కూడా జారీ చేశారు. తుపాను సమయంలో ప్రధానంగా పలు సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే పుకార్లను నమ్మవద్దు, ప్రశాంతంగా ఉండండి, భయాందోళన అవసరం లేదు. అత్యవసర కమ్యూనికేషన్ కోసం మీ మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసుకుంటూ ఉండండి, వాతావరణ హెచ్చరికలు కోసం మెసేజ్‌లను గమనిస్తూ ఉండండి. మీ భద్రత మరియు మనుగడ కోసం అవసరమైన వస్తువులతో "అత్యవసర వస్తు సామగ్రిని" సిద్ధం చేసుకోండి. ప్రభుత్వ అధికారులు సూచించిన వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్ళండి. మీ పత్రాలు /సర్టిఫికెట్స్ మరియు విలువైన వస్తువులను వాటర్ ప్రూఫ్ కంటైనర్లు/ కవర్ లో ఉంచండి. ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి, అన్ని ఎలక్ట్రికల్ ఉపకరణాలు మరియు గ్యాస్ కనెక్షలను తీసివేయండి. తలుపులు మరియు కిటికీలు మూసి ఉంచండి. మీ ఇల్లు సురక్షితం కాకపోతే, తుపాను ప్రారంభం కాకముందే సురక్షితమైన ఆశ్రయం/షెల్టర్ కు చేరుకోండి. పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు స్తంభాల కింద ఎప్పుడూ ఉండకండి. పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాడును విప్పి వాటిని వదిలివేయండి. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళకండి. అత్యవసర సహాయ సమాచారం నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 246344, ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 295990, ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 95028 36762, ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 6301432849, ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 8919134718, అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం

నిర్వహణలో 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నెంబర్లు : 112, 1070, 1800 425 0101 లకు కాల్ చేయవచ్చని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.

రాయచోటి నియోజకవర్గంలో
కొత్తగా 32 పోలింగ్ కేంద్రాలు : ఆర్డీవో శ్రీనివాసులు

రాజకీయపక్షాల ప్రతినిధులతో సమావేశమైన ఆర్డీవో శ్రీనివాసులు

రాజంపేట,అక్టోబర్ 26 ప్రభాతవార్త

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాయచోటి నియోజవర్గంలో కొత్తగా 32 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆర్డీవో శ్రీనివాసులు వెల్లడించారు. ఈ మేరకు రాజకీయ పక్షాల నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ పోలింగ్ కేంద్రంలో 1200 మంది ఓటర్లు మించి ఉన్నట్లయితే కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా మండలాల ఏఈఆర్వోలు నియోజకవర్గం లో 32 ఏర్పాటు చేయవచ్చని ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. రాయచోటిలో 18 పోలింగ్ కేంద్రాలు, గాలివీడులో 9, సంబేపల్లి 3, లక్కిరెడ్డిపల్లె, చిన్నమండెం మండలాల్లో ఒక్కొక్క పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు అందినట్లు తెలిపారు. ఈ కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని రాజకీయ పక్షాల నేతలను ఆర్డిఓ కోరారు. సమావేశంలో రాయచోటి తాసిల్దార్ నరసింహా కుమార్, సంబేపల్లి తాసిల్దార్ ఎంవి సుబ్రహ్మణ్యం రెడ్డి, నియోజకవర్గంలోని ఇతర మండలాల తాసిల్దారులతో పాటు, కాంగ్రెస్, తెలుగుదేశం, జనసేన, వైసిపి సిపిఐ, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

దూసుకొస్తున్న 'మొంథా' తుఫాన్

రాజంపేటకు చేరుకున్న ఎస్డిఆర్ఎఫ్ బృందం
అన్నమయ్య జిల్లాలో హై అలర్ట్
కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం 08561 29006
రాజంపేట సబ్ కలెక్టర్ 9441344273
రాయచోటి ఆర్డిఓ ఆఫీస్ 8977942408
అన్ని తాసిల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు

నిత్య పూజ కోన రహదారిలో వరద ప్రవాహం

రాజంపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త

కడప శివారులో పాలకొండ వద్ద జలపాతం

'మొంథా' తుఫాన్ పై, వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తుఫాను ముప్పు అన్నమయ్య జిల్లాకు కూడా ఉందని అందిన ఆదేశాలతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే రాజంపేట ,రాయచోటి డివిజన్లో ఆయన పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉండాలనీ తాసిల్దార్లను ఆదేశించారు. అంతేకాకుండా జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అలాగే రాజంపేట, రాయచోటి, మదనపల్లె రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో 24 గంటలు పనిచేసే పనిచేసే కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశారు. సోమ, మంగళవారాలు అధికారులకు సెలవులు కూడా రద్దు చేశారు. చెయ్యేరు, గుండ్లజన, పింఛ నదుల్లో ఎవరు దిగవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జలపాతాల వద్దకు కూడా వెళ్ళవద్దని కోరారు. సోమశిల వెనక జలాల్లో సమీప గ్రామాల ప్రజలు అపరమ్మత్తం కావాలని కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. విదేశీ పర్యటన నుంచి రాగానే, అన్ని డిపార్టుమెంట్లు, కలెక్టర్లతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజంపేటకు ఇప్పటికే ఎస్డిఆర్ఎఫ్ బృందం చేరుకుంది.ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం జరగకూడదని, తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇపటికే తుఫాను ప్రభావిత 11 జిల్లాలకు అత్యవసర నిధులు విడుదల చేసిన ప్రభుత్వం.రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించి ప్రాంతీయ సమన్వయ అధికారులను కూడా నియమించిన ప్రభుత్వం. అన్నమయ్య జిల్లాలో ఆయా మండలాల తాసిల్దార్ కార్యాలయాలు కింద పేర్కొన్న ఫోన్ నెంబర్లలో అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. రాజంపేట 781146205 నందలూరు 787981124493 టి సుండుపల్లె 9701908386 వీరబల్లె 949407667 కోడూరు 9100283994 ఓబులవారిపల్లె 6300509697 చిట్వేల్ 9618873 25 పుల్లంపేట 8309807937 పెనగలూరు 912516172రాయచోటి 9985156529రామాపురం 9441636606 లక్కిరెడ్డిపల్లె 9849069519 చిన్నమండెం 9908803304 సంబేపల్లి 91820 68858 పీలేరు7013871702 కలకడ 8897586910 గుర్రంకొండ 9885423887 కెవి పల్లె 9490729836 గాలివీడు 9000177535.

ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల పరిశీలన

చిన్నమండెం అక్టోబర్ 26 ప్రభాతవార్త :

29 సీఎం ప్రోగ్రాం ఉన్నందువలన ప్రోగ్రామానికి సంబంధించిన స్థలాలను శనివారం నుండి జేసీబీ లాతో ట్రాక్టర్లతో క్లినింగ్ చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం బహిరంగ సభ,గృహాల ప్రారంబోస్తావం, హెలిప్యాడ్ ల్యాండింగ్ స్థలాల జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,యస్ పి ధీరజ్ ,జేసీ అదర్స్ రాజేందర్, ఆర్డీఓ శ్రీనివాసులు డీపీఓ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ, తదితరులు పరిశీలించి నిర్వాకులకు పలు సూచనలు చేశారు. అలాగే ముఖ్యమంత్రి హెలిప్యాడ్ నుంచి వెళ్ళు రహదారి ప్రక్కనున్న గృహాలలో వున్నవారి వివరాలను పోలీసులు సేకరించి పరిసరాలను పరిశీలించారు.అలాగే పలువురు టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి పర్యటన స్థానాలను పరిశీలించారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా

పోలీసు ఆయుధాల ప్రదర్శన (ఓపెన్ హౌస్)

- ఆసక్తిగా తిలకించిన విద్యార్థులు

కడప, అక్టోబరు 26, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వారు వినియోగించే ఆయుదాలు, దుస్తులు, పనిముట్లు, నేర దర్యాప్తు విధానం తదితర విషయాలను విద్యార్థులకు తెలియజేయడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వారోత్సవాల్లో ప్రజల శ్రేయస్సుకు, దేశ రక్షణకు ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాంబు డిస్పోజబుల్ టీం, ఫింగర్ ప్రింట్, పోలీసు కంట్రోల్ రూం, కమ్యూనికేషన్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్‌స్క్వాడ్ బృందాలు, ఆయుధాల - విడి భాగాల సమాచారం గురించి (ఏకే 47, విల్ పిస్టల్, గ్లో 17, కార్బన్, ఇన్సాస్ రైఫిల్, గ్యాస్ గన్, గ్రనేడ్, సీసీటీఎన్ఎస్, ఫోరెన్సిక్, ఆర్ఎఫ్ఎస్ఎల్ తదితర విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. బాడీ వర్న్ కెమెరాలు, డ్రోన్ కెమెరా, వీహెచ్ఎఫ్ సెట్, రోబో డ్రెస్‌ను ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పోజల్ టీం వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్ (డీఎస్ఎండీ), టెలీస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్‌లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. నగరంలోని వివిధ స్కూళ్లకు చెందిన 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివరాముడు, ఆర్ఎస్సైలు స్వామినాయక్, అప్పలనాయుడు, రామస్వామి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాలకు నీట మునిగిన పత్తి పంట...

ఖాజీపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

ఇటీవలి కాలంలో కురిసిన వర్షాలకు మండలంలో వరి, పత్తి పంటలు నీట మునిగి రైతులకి తీవ్ర వేదనను మిగిల్చాయి. ఆరుగాలం కష్టించి అప్పు, సొప్పు చేసి సాగుచేసిన పంట కళ్ల ముందరే నీటిపాలవుతుంటే రైతుల బాధ వర్ణనాతీతం. ముఖ్యంగా సుంకేసుల గ్రామంలో దాదాపు రెండువేల ఎకరాలకు పైగా పత్తి పంటను సాగుచేశారు. ఎకరాకు దాదాపు ఇప్పటికే ఇరభై వేల రూపాయలు పైగా ఖర్చు చేసి పంట సాగుకు పెట్టుబడి పెడితే వర్షాల కారణంగా ఒక్క రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా రైతులు దుగ్గి రెడ్డి మురళి మోహన్ రెడ్డి మరియు డి.బసన్నగారి సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ గ్రామంలో అధిక శాతం మంది రైతులు పత్తి పంటను సాగుచేసినారని అకాల వర్షానికి మొత్తం పైరులో నీరు నిలుస్తూ మరల సేద్యం చేసుకునే దానికి లేకుండా పరిస్థితి ఉంది. పత్తి మొత్తం పనికిరాని విధంగా ఉందనీ ఇప్పటివరకు ఎకరాకు దాదాపు 20 వేల పైన ఖర్చు చేయడం జరిగిందనీ రైతులకు కనీసం ఒక్క రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేదనీ కావున అధికారులు గాని, ప్రభుత్వం గానీ తక్షణమే స్పందించి నష్టపోయిన పంట వివరాలను సేకరించి ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరారు. నీట మునిగిన పంటలను ఖివార్తఖి కు ప్రత్యక్షంగా చూపిస్తూ రైతు నాయకులు గజ్జల చెన్నాకేశవరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సాంబశివరెడ్డి, వేంకటసుబ్బారెడ్డి, గజ్జల శ్రీనివాసులు రెడ్డి, కుడిముల లక్ష్మి రెడ్డి, జి.చంద్ర శేఖర్ రెడ్డి, బొర్రా చిన్న ఓబుల రెడ్డి, సుంకేసుల రైతులు తమ బాధలను వార్త తో పంచుకున్నారు.

వెలిగల్లు నీళ్ళతో చెరువు జలకళతో రైతుల ఆనందం

లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండలం కస్తూరి రాజు గారి పల్లి పంచాయతీ లో గత మూడు సంవత్సరాలు గా చెరువు లు నిండగా పం టలు పెట్టక రైతుల చాన ఇబ్బందులు ,పశువులు తాగడానికి నీళ్ళు లేక చాన ఇబ్బంది పడుతున్నాం అని మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి పేర్కొన్నారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో వేళ్లిగల్లు నీరు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులను నింపడం జరుగుతుందని ముఖ్యంగా కస్తూరి రాజు గారి పల్లి గ్రామపంచాయతీలోని వెంగళ నారాయణ చాగలగుట్ట పల్లి సూర్యనారాయణ చెరువులు పలు చెరువులు నిండి జలకలతో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు వెలిగల్లు నీళ్లు వదలాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్,మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి, ఉమాపతిరెడ్డి, రాజేంద్ర రెడ్డి, విన్నవించారన్నారు మూడు సంవత్సరాల నుండి చెరువు లలో చుక్క నీరు లేదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి మంచి హృదయంతో వెలిగల్లు నీళ్లు చెరువులకు వదలడం వల్ల చెరువు నిండి పొంగి పొర్లు తున్నాయి ప్రతి రైతు ఆనందంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు అస్మతుల్లా బీసీ నాయకులు వాసుదేవుడు ఘోర సాదుల్ల రవి ముత్యాల్ గురు మూర్తి వెంకటేష్ రామయ్య కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధి కొరకు ప్రతిపాదనలు

గోపవరం. సెప్టెంబర్.26.ప్రభాతవార్త.

మండలంలోని మడకల వారి పల్లె రూప రామ్ పేట శివాలయం శ్రీ పార్వతి సమేత శివానంద స్వామి దేవాలయం నందు ఈరోజు ఆంధ్రప్రదేశ్‌దేవాదాయ శాఖ మంత్రి ఆదేశానుసారము జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జి మల్లికార్జున ప్రసాద్, వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి ఏపీఐఐసి డైరెక్టర్ రూపురాంపేట శివాలయమును సందర్శించి దాదాపు 5కోట్ల టిజిఎఫ్ నిధులతో పనులు చేయుటకు ఏమేమి పనులు చేయవలెను ఎంత బడ్జెట్ అవుతుందో మంత్రి ఆదేశాల మేరకు వీరు ఇరువురితోపాటు రూపురాంపేట శివాలయ చైర్మన్ మరియు సభ్యులు శివాలయమును సందర్శించి ఐదు కోట్ల టిజిఎఫ్ నిధులు మంజూరు కొరకు ప్రతిపాదనలు తయారుచేసి పంపమన్నారు ఇదివరకే వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి ఆయన సొంత నిధులతో శివాలయం నందు కళ్యాణమండపం భోజనశాల భక్తుల కొరకు రూములు మరియు వంటశాల ఆలయం చుట్టూ గిరి ప్రదర్శన పై పనులన్నీ ఇప్పటికే దాదాపుగా 75 పనులు జరుగుతున్నాయి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు దేవదాయ శాఖ అదనంగా నిధులు మంజూరు చేపించుకొని ఆలయ గోపురాలు కోనేరు గోశాల భజన మందిరము యాగశాల ఇవన్నీ చేయాలని ప్రతిపాదనలు వద్దుబోయిన ప్రసాద్ రెడ్డి నిధులు మంజూరు చేయాలని ప్రతి వాదన పెట్టారు ఆలయం దగ్గర జరిగే పనులు చూసి మున్సిపాలిటీ ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉరేసుకుని మహిళా లెక్చరర్ ఆత్మహత్య

ప్రొద్దుటూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మానసికంగా కుంగిపోయిన ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన కడప జిల్లా పొద్దుటూరు సిటీ ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో జరిగింది. చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోవడంతో ఇద్దరు అక్కా చెల్లెళ్లు తాత వద్ద పెరిగారు. ఇటీవల అక్క కవిత పెళ్లి కాగా మహేశ్వరి(26) తతయ్య వద్దే ఉంటూ అతడి బాగోగులు చూసుకుంటూ చాపాడు మండలంలోని ఓ కాలేజ్‌లో లెక్చరర్‌గా పని చేస్తోంది. పేరెంట్స్ చనిపోవడం, అక్కకు పెళ్లవడంతో ఒంటరిగా ఫీలైన మహేశ్వరి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అక్క కవిత ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్య ...

బద్వేలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త

పట్టణంలోని కోటిరెడ్డినగర్‌లో నివాసముంటున్న మల్లీశ్వరి(28) శనివారం మృతి చెందింది. మృతురాలు బి. కోడూరు మండలం ,తంగేడు పల్లెలో సచివాలయ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. రామాపురంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రామనరసారెడ్డితో ఈమెకు మూడేళ్ల క్రితం వివాహమైంది. ఏమైందో తెలియదు శనివారం మల్లీశ్వరి ఉరి వేసుకుని మృతి చెందినట్లు భర్త తెలిపారు. అయితే మృతురాలి తల్లిదండ్రులు తమ బిడ్డ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, తమ బిడ్డకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ మేరకు ఈ విషయమై పోలీసులను ప్రశ్నించగా అలాంటిదేమీ లేదని ఇరువురి తరఫున కేసు నమోదు చేశామని పోస్టుమార్టం పోస్టుమార్టం నివేదిక వచ్చిన అనంతరం కేసు దర్యాప్తు చేపట్టి ఎవరికి ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామన్నారు.

కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేఖత

సంబేపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త

18 నెలల కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేఖత వచ్చిందని వైఎస్ఆర్ సీపి మాజీ ఎమ్మెల్యే హిందూపురం పరిశీలకులు ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం సంబేపల్లె మండలం గుణ్ణికుంట్ల, గురిగింజకుంట గ్రామాల ప్రజలు, కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమాలలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి ,మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు గొర్ల రమేష్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి తదితర నాయకులతో కలసి రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లవేళలా తోడుగావుంటూ కుటుంబ సభ్యుడిగా ఉంటామన్నారు. రాబోయేది మళ్లీ జగనన్న ప్రభుత్వమే. అందుకు పునాది ఈ కోటి సంతకాల ఉద్యమమే కావాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ సీపీ చేపట్టిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజల ఆరోగ్యాలను పట్టించు కోకుండా ధనార్జనే ధ్యేయంగా కూటమి నాయకులు వున్నారన్నారు.

ప్రభుత్వం పునరాలోచన చేయాలి

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్26 ప్రభాతవార్త:

ఏపీటీఎఫ్ రీజియన్ ఆఫీస్ పోరుమామిళ్లలో ఆదివారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి భూపాలరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష అనేది అయేమయంలో, పెద్దభారంతో మానసికముగా విద్యార్థులకు భోధన చేయడం కష్టతరంగా ఉంటుందన్నారు. టెట్ విషయం లో ప్రభుత్వం పునరాలోచన చేసి సమస్య పరిష్కారం చేస్తే విద్యాశాఖ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి సుబ్బయ్య, సత్తార్, సురేంద్రరెడ్డి, జగన్మోహనరెడ్డి, భాస్కరెడ్డి, కృష్ణారెడ్డి నరసింహారెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కరిమున్నీసా

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్26 ప్రభాతవార్త:



బద్వేలు నియోజకవర్గం, పోరుమామిళ్ల మండలానికి చెందిన షేక్ చాంద్ బాయ్ కరిమున్నీసా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుమామిళ్ల మండలం మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ నియామకం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డిల సూచనలతో జరిగింది.

దెబ్బతిన్న వరి పొలాల పరిశీలన

పెనగలూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని నారాయణ నెల్లూరు, కోమంతరాజపురం గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దెబ్బతిన్న ప్రతి రైతు పంటను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ముందుగా రైతులు పంట పూర్తిగా దెబ్బతినకుండా తక్షణ చర్యలు పాటించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మరియు రైల్వే కోడూరు ఏడిఏలు కే. శివశంకర్, ఎస్. మణి, పెనగలూరు మండలం వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం , గ్రామ రైతులు రైతు సేవా కేంద్రాల సిబ్బంది శ్రీరామ్ నాయక్, సుజన పాల్గొన్నారు.

శిల్పారంలో విద్యుత్‌పై ఆకట్టుకున్న బుర్రకథలు

కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

విద్యుత్ లో ఉండే లోటుపాట్లు.. అలాగే విద్యుత్ లో అవినీతి జరగకుండా ఉండాలనే కాన్సెప్ట్ తో బుర్రకథ, జానపద నృత్య రూపంలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆదివారం కడప శిల్పారామంలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్ వారి విజిలెన్స్ వారోత్సవాలు సందర్భంగా సాంస్కృతిక కళా వేదిక పైన నగర ప్రజలకు విద్యుత్ విజిలెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరము పవర్ గ్రిడ్ విజిలెన్స్ ఆఫీసర్ డీజియం హరి వెంకట రమణ మాట్లాడుతూ ప్రతి పౌరుడు నిజాయితీ, పారదర్శకత, నైతిక విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడటమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. విజిలెన్స్ అనేది కేవలం ఒక వారం కార్యక్రమం కాదు, మన జీవిత విధానం కావాలని చెప్పారు. నిజాయితీతో పనిచేయడం ద్వారా మాత్రమే అవినీతిరహిత సమాజం సాధ్యమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం సిబ్బంది, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్ డీ.జీ.యం హరి వెంకట రమణ పవర్ గ్రిడ్ విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా సునీల్ కుమార్

కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

వైఎస్ఆర్ సిపి ఎస్సి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కడప నగరానికి చెందిన పులిసునీల్ కుమార్‌తో పాటుగా మరో నాలుగు జిల్లాలకు సంబంధించిన వర్కింగ్ ప్రెసిడెంట్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్.జగన్మోహనరెడ్డి నియమించారు. అదివారం కడప నగరంలో వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎస్సి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పార్టీ కోసం మరింత కష్టపడి పని చేస్తానన్నారు.

లోకేష్‌కు ఎమ్మెల్యే అభినందనలు

రామసముద్రం,అక్టోబర్ 26 ప్రభాతవార్త

మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆదివారం రామసముద్రం మండల వాసికి అభినందనలు తెలిపారు. వివరాల మేరకు రామసముద్రం మండలం, ఊలపాడు గ్రామపంచాయతీ, గంపనపల్లి గ్రామానికి చెందిన పరమప్పగారి లోకేష్ కు ఇటీవల మెగా డీఎస్సీ 2025లో సెకండరీ గ్రేడ్ టీచర్ గా సెలెక్ట్ అయిన సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష అభినందించడం జరిగింది. లోకేష్ బైరెడ్డిపల్లి మండలం,దాసర్లపల్లిలో విధులు నిర్వర్తించనున్నారు. ఈ సందర్భంగా లోకేష్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే షాజహాన్ భాషకు ధన్యవాదములు తెలియజేశారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు డిపిఎస్ విద్యార్థి లతీష్ కుమార్ ఎంపిక

మదనపల్లి క్రైమ్ అక్టోబర్ 26 ప్రభాతవార్త.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఢిల్లీ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి లతీష్ కుమార్ ఎంపికైనట్లు స్కూల్ చైర్ పర్సన్లు అమృత, శ్రీదేవిలు తెలిపారు. ఆదివారం నగరి లో ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్19 క్రికెట్ పోటీలను నిర్వహించి రాష్ట్రస్థాయి జట్టును ఎంపిక చేశారు. ఈ పోటీలలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన క్రీడాకారుడు లతీఫ్ కుమార్ అద్భుత ప్రతిభను కనబరిచి రాష్ట్రాస్థాయి పోటీ లకు ఎంపిక అయ్యాడు. నవంబర్ 1నుంచి శ్రీకాకుళం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో లతీఫ్ కుమార్ పాల్గొన డం జరుగుతుందన్నారు. లతీఫ్ కుమార్ ను అమృత, శ్రీదేవి, ప్రిన్సిపల్ షహనాజ్ ఖాన్, పిఈటిలు మహమ్మద్ అలీ, భాను ప్రకాష్, రవి, జతీష్, శబ్నంలు అభినందించారు.

క్యూర్ కోడ్ ద్వారా నకిలీ మద్యాన్ని అరికట్టవచ్చు

జమ్మలమడుగు, అక్టోబరు 26, ప్రభాతవార్త:

జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో ఆదివారం తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కల్తీ మద్యం ఘటన నేపథ్యంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం క్యూర్ కోడ్ సిస్టం తెచ్చిందన్నారు. దీని ద్వారా నకిలీ మద్యాన్ని అరికట్టవచ్చని నకిలీ మద్యం అని తేలితే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో జే బ్రాండ్స్ ద్వారా ఎంతో మంది మరణించినా లెక్క చేయలేదన్నారు. మంచి ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు. నకిలీ మద్యం గురించి మాట్లాడిన నైతికత వైసీపీకి లేదన్నారు. వైసీపీ నాయకులు గత ప్రభుత్వంలో చూసి అవగాహన ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ముద్దనూరు తెదేపా మండల అధ్యక్షులు శివరామిరెడ్డి, పాండులు, జీకే గైబు, హుసేన్‌రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో మానవతా విలువలు పెంపొందించాలి

పులివెందుల, అక్టోబర్ 26 ప్రభాత వార్త :

సమాజంలో తగ్గిపోతున్న మానవత విలువలను పెంపొందించాలి అని రిటైర్డ్ తహసీల్దార్ రామిరెడ్డి అన్నారు. పులివెందుల లోని స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశము ఆదివారం ఉదయంమానవత డైరెక్టర్ ఎన్ ఎస్ శంభు రెడ్డి అధ్యక్షతన గీతా మందిరం నందు నిర్వహించడమైనది. అధ్యక్షులవారు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేపట్టి నటువంటి కార్యక్రమా లు వివరించారు. ముఖ్య అతిథులుగా సి రామిరెడ్డి రిటైర్డ్ తహసిల్దారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మానవత విలువలు నానాటికి క్షీణిస్తున్నాయనీ వీటిని పునరుద్ధరించటానికి మానవత సంస్థ కృషి చేయవలసినదిగా సూచించారు .మానవత చైర్మన్ డివి కొండారెడ్డి సభ్యత్వ నమోదును పెంచవలసినదిగా కోరారు. పులివెందులకు చెందిన కే చిన్నయ్య కాలు విరిగి సర్జరీ చేయించు కొని ప్రస్తుతము డయాలసిస్ ట్రీట్మెంట్ తీసుకుంటున్న విషయమును వారి కుమార్తె మానవత సంస్థ దృష్టికి తెచ్చింది.వారికి సంస్థ తరుపున 7400 రూపాయలు ఆర్థిక సహాయము అందించడ మైనది. సమావేశానికి హాజరైన సభ్యులకు అల్పా హారం ఏర్పాటుచేసిన మానవతా సంస్థ చైర్మన్ శ్రీదేవి రెడ్డి కొండారెడ్డికి సంస్థ తరఫున ధన్యవాదాలు తెలుపారు. ఈ కార్యక్రమంలో మానవత సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాల ప్రకారం జీతాలు పెంచాలి

పులివెందుల, అక్టోబర్ 26 ప్రభాత వార్త :

లోమడ వద్ద ఉన్న టాటా సోలార్ ఎనర్జీ ప్లాంట్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి కార్మిక చట్టాల (లేబర్ యాక్ట్స్) ప్రకారం జీతాలను పెంచాలని దాదాపు 2017 నుండి సంస్థలో బాధ్యతగా ప్లాంట్ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న సోలార్ సెక్యూరిటీ సిబ్బందికి ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు మరియు శ్రమకు అనుగుణంగా తక్షణమే జీతాలు పెంచాలని సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు డిమాండ్ చేశారు.సెక్యూరిటీ శాంతియుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక చట్టాల స్ఫూర్తికి అనుగుణంగా కనీస వేతనాలు మరియు జీవన వ్యయానికి తగిన వేతనం అందించడం యాజమాన్యం బాధ్యత అని అంతేకాక గతంలో విశ్వం సెక్యూరిటీ ఏజెన్సీ హామీ ఇచ్చిన బోనస్‌ను ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బోనస్‌ను నిలిపివేయడం లేదా ఆలస్యం చేయడం అనేది ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తుందనీ మరియు కార్మిక నిబంధనలను ఉల్లంఘించినట్లే అవుతుందనీ 6 వేల నుంచి మొదలై ఈరోజు 11 వేల వరకు జీతం తీసుకుంటున్న సెక్యూరిటీ సిబ్బందికి ప్రస్తుత దైనందిన జీవితంలో పెరిగిపోయిన రోజు వారి ఖర్చుల ప్రకారం జీతాల పెంపుపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. పులివెందుల ప్రాంతంలో విశ్వం ఏజెన్సీ ద్వారా అనేకమంది సెక్యూరిటీ కార్మికులు పనిచేస్తున్నారు ఒక్కొక్కచోట ఒక్కో రకమైన జీతభత్యాలు ఉన్నాయని టాటా సోలార్ ఎనర్జీ ప్లాంట్ యాజమాన్యం మరియు విశ్వం సెక్యూరిటీ ఏజెన్సీ తక్షణమే ఈ అంశాలపై దృష్టి సారించి, సెక్యూరిటీ సిబ్బందికి న్యాయం చేయాలని, చట్టపరమైన బాధ్యతలను నెరవేర్చాలని లేనిపక్షంలో, సెక్యూరిటీ ఏజెన్సీలో పనిచేస్తున్న మొత్తం సిబ్బందితో కలిసి వచ్చే కార్మిక సంఘాలతో పెద్ద ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సింహాద్రిపురం మండల కార్యదర్శి అమీర్ భాష సెక్యూరిటీ సిబ్బంది చంద్రశేఖర్ రామకృష్ణ మస్తాన్ గంగాధర్ వీరాంజనేయులు నాగేష్ వర్మ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సరుడు,నల్ల పూస చైన్ అపహరణ,

మైదుకూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :

మైదుకూరు పట్టణ మున్సిపాలిటీలోని అనుకుంట 18 వ వార్డులో విఆర్ కాలేజీ దగ్గర కాజూనా (60సం), ఓ ఫంక్షన్ నిమిత్తం ప్రొద్దుటూరుకు వెళ్లి వస్తుండగా నంద్యాల రోడ్డు 18 వ వార్డులో ఇంటికి వెళుతుండగా చైన్ స్నాచింగ్ దొంగలు ఆమె మెడలోని సరుడు, నల్లల్ చైన్ అపహరించిన ఇద్దరు దొంగలు స్థానికులు చూసి కేకలు వేయడంతో స్కూటీని వదిలి పారిపోయిన దొంగలు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ భవాని శంకరునికి గోధుమలతో అలంకారం.

చిట్వేలి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

స్థానిక మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో ఉన్న శ్రీ భవాని శంకర స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ఐదవ రోజు ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకారాలను నిర్వహించారు. ప్రదోషకాల విశేష పూజలతో పాటు,మూల విగ్రహాన్ని గోధుమలతో సుందరంగా అర్చకులు అరవింద శర్మ అలంకరించారు. స్వామివారికి ఉయ్యాల సేవను నిర్వహించారు. గ్రామస్తులతో పాటు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పెద్దలు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.

గండి కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

లక్కిరెడ్డిపల్లి; అక్టోబర్ 26 ,ప్రభాత వార్త

లక్కిరెడ్డిపల్లి వెలిగల్లు ప్రాజెక్ట్ ప్రధాన కాల్వ కు గండి కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివారం సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు రెడ్డివారిపల్లి, చింతకుంటపల్లి, అప్పకొండయ్య గారి పల్లి, రైతులతో కలిసి వెలిగల్లు ప్రధాన కెనాలను పరిశీలించారు, అనంతరం ప్రాజెక్టు డి ఈ గారితో చర్చించి సమస్యను పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాలలోని అన్ని చెరువులకు నీళ్లు నింపాలని, తద్వారా తాగునీటి సమస్య తోపాటు రైతాంగానికి సంబంధించి ఉపయోగకరంగా ఉంటుందన్నారు, ఇప్పటికే అనేక గ్రామాలలో తాగడానికి నీళ్లు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు, కెనాల్ ను పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంతో అక్కడక్కడ ప్రధాన కాలువకు గండ్లు కొట్టి నీళ్లు మళ్లించుకుపోతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అన్ని చెరువులకు నీళ్లు అందే విధంగా చర్యలు తీసుకొని నిరక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మానవత సేవలు విస్తృతం చేసేందుకు కృషి

వేంపల్లె :అక్టోబర్:26:(ప్రభాత వార్త)

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సేవలను మరింత విస్తృతం చేసేందుకు కృషి చేయాలని ఆ సంస్థ మండల శాఖ ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో సంస్థ మాసాంతర సమావేశం ఏర్పాటు చేశారు. ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగేశ్వర బాబు లు పలు అంశాలపై దిశానిర్దేశాలు చేశారు. ప్రతి ఒక్కరూ ఉత్తమ సమాజ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలని, వీటికి అణుగుణంగా ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని సంస్థ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. సమాజంలోని నిరాశ్రయులు, అభాగ్యులు, అనాధల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, వీరికి మానవత సంస్థ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అలాగే భవిష్యత్ కార్యాచరణ గురించి సభ్యులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కావలి క్రిష్ణతేజ, డా.రాజారాం, బాలాజీ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

మాజీ గ్రంథాలయ ఛైర్మన్‌ని పరామర్శించిన ఎమ్మెల్సీ

పులివెందుల అక్టోబర్ 26 ప్రభాత వార్త :

కడప జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మన్ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణా రెడ్డినీ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించు కుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రమణారెడ్డినీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం కుదుటపడుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని, మళ్లీ ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో టీడీపీ కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరరెడ్డి, జమ్మలమడుగు చిన్నా, నవీన్ పాల్గొన్నారు.

ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

రామసముద్రం, అక్టోబర్26 ప్రభాతవార్త

మండలంలోని ప్రజలు మొంథా తుఫాను కారణంగా27,28,29 తేదీలలో అతి భారీ వర్షాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై రమేష్ బాబు ఆదివారం ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. విద్యుత్ స్తంభాలు వైర్లు, చెట్ల దగ్గర నిలబడకుండా ఉండుట బలహీనంగా ఉన్న షెడ్లను తొలగించుట లేదా మరమ్మత్తులు చేపట్టటం, పాత ఫ్లెక్సీలను తొలగించడం ఇళ్ల పరిసరాలలో ప్రమాదంగా వంగి ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం గాలి వర్షం ఎక్కువగా ఉన్న సమయంలో ఇంటి బయటకు వెళ్లకుండా ఉండటం ఇంట్లో అవసరమైన ఆహార వస్తువులను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు వెంటనే మాకు తెలియజేయాలని లేదా విపత్తు నిర్వహణ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

వేంపల్లెలో గ్రామసింహాలు పట్టివేత

వేంపల్లె :అక్టోబర్ 26:(ప్రభాత వార్త)

వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తున్న గ్రామ సింహాలను పట్టి అటవీ ప్రాంతంలో వదలి పెట్టారు. గ్రామ సింహాలను (కుక్కలు) పట్టించాలని ప్రజల పిర్యాదు మేరకు ఆదివారం పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి, ఎస్ డబ్ల్యూపిసి ఇన్ ఛార్జ్ తెలంగాణ వలి ఆధ్వర్యంలో చంద్రగిరికి చెందిన చిట్టిబాబు బృందం గ్రామ సింహాలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కుక్కలు వేంపల్లెలోని వృద్ధులకు, చిన్న పిల్లలకు, మోటర్ బైకులో వెళ్ళే వారిపై స్వైర విహారం చేస్తున్నట్లు పిర్యాదు రావడం జరిగిందని చెప్పారు. కాబట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చంద్రగిరి నుండి పిలిపించి కుక్కలను పట్టి వేసి సూదూర ప్రాంతాల్లో వదలి పెట్టుతున్నట్లు చెప్పారు. కుక్కలకు కూడ ఎలాంటి గాయాలు కాని, హాని జరగకుండా కుక్కలను పెట్టాలని సూచించినట్లు చెప్పారు. కుక్కలను పట్టడం వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధి తిరిగి కుక్కలు అన్ని పట్టి వేయడం జరుగుతుందని చెప్పారు.

సామాజిక సేవలతో గుర్తింపు సాధ్యం..

వేంపల్లె :అక్టోబర్ 26:(ప్రభాత వార్త)

సామాజిక సేవలతో తమ గుర్తింపు సాధ్యమని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ జె.దీప్తి అన్నారు. ఏడు రోజుల పాటు ఎన్ఎస్ఎస్ 11,13,14,15 విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలకు, విద్యార్థులకు సామాజిక ఆర్థిక సర్వే, సేంద్రీయ వ్యవసాయం, మాదక ద్రవ్యాల నిర్మూలన తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. గ్రామాల్లోని ప్రజలు చైతన్యవంతం కావడం, వివిధ అంశాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని డా.జె.దీప్తి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాల అధికారులు డా.తిరుపతి రెడ్డి, గోవర్ధన్, సుబ్బరాయుడు, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

గడియారం పురస్కారం అందుకోవడం నా పూర్వజన్మ సుకృతం

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 26, ప్రభాత వార్త :

మహాకవి గడియారం వెంకట శేషశాస్త్రి 44వ సాహిత్య పురస్కారం అందుకోవడం పూర్వజన్మ సుకృతమని యువ కవి పరిమి శ్రీ రామ్నాథ్ అన్నారు. యువ కవి పరిమి శ్రీరామనాథ్ రచించిన జీవాతువు కావ్యానికి మహాకవి గడియారం వెంకట శేష శాస్త్రి 44వ సాహిత్య పురస్కారం ప్రదానం చేశారు. ఆదివారం స్థానిక అరబిందో ఇంటిగ్రల్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కవి ఏ.సి.దస్తగిరి మాట్లాడుతూ పరిమి శ్రీరామనాథ్ చిన్న వయస్సులోనే కావ్యాన్ని రచించడం గొప్ప విషయం అని కొనియాడారు. ఆయన జీవాతువు కావ్యాన్ని ఆకట్టుకునేలా రచించారన్నారు. రచయిత కొమ్మిశెట్టి మోహన్ మాట్లాడుతూ పరిమి శ్రీరామనాథ్ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేస్తూ రచనా రంగంపై ఆసక్తిని కన పరచడం హర్షణీయమన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని మంచి రచనలు చేయాలని ఆకాంక్షించారు. అవార్డు గ్రహీత పరిమి శ్రీరామనాథ్ మాట్లాడుతూ తనకు గడియారం పురస్కారం లభించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో రచనా సాహిత్య వేదిక ఉపాధ్యక్షులు జి.వి. శేష శర్మ, అధ్యక్షుడు విహారి, ప్రధాన కార్యదర్శి భూతపూరి గోపాలకృష్ణ శాస్త్రి, రచయిత జింకా సుబ్రహ్మణ్యం, మూలే రామమునిరెడ్డి, గజ్జల వెంకటేశ్వర రెడ్డి, సాహిత్యాభిమానులు, గడియారం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

న్యూస్ ఎడిటర్‌కు సన్మానం..

సుండుపల్లె,అక్టోబర్ 26, ప్రభాతవార్త :

సుండుపల్లె మానవతా ఆధ్వర్యంలో విజయవాడ దురదర్శన్ న్యూస్ ఎడిటర్

శనగ విత్తనాల పంపిణీకి రిజిస్ట్రేషన్

తొండూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త :

మండలంలోని రైతు సోదరులకు రేపటి నుంచి 25 శాతం రాయితీతో శనగ విత్తనాల పంపిణీ చేయుటకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభిస్తామని మండల వ్యవసాయ అధికారి రీ రాజు తెలిపారు.రైతు సోదరులకు తెలియజేయడం ఏ మనగా ప్రభుత్వం నుండి శనగలుపంపిణీ చేయడం జరుగుతుంది. శనగలు కావలసిన రైతు సోదరులు మీ పరిధిలోని రైతు సేవా కేంద్రం నందు ఆధార్, భూమి పాస్బుక్ తీసుకొని రైతు బయోమెట్రిక్ ద్వారా డబ్బులు కట్టి రిజిస్ట్రేషన్చేపించుకోవలసిందిగాకోరుచున్నాను.ఒక్కో బ్యాగు 20 కేజీలు ఒక్కో బ్యా గు ధర 1170 రూ 0.5 ఎకరా లోపు 1 బ్యాగు 1 ఎకరాల లోపు 2 బ్యాగులు, 1.5 ఎకరాల లోపు 3 బ్యాగులు, 2 ఎకరాల లోపు 4 బ్యా గులు, 2 ఎకరాల పైన ఎంత ఉన్న 5 బ్యాగులు మాత్రమే ఇవ్వడం జరుగు తుంది. రిజిస్ట్రేషన్ 3 రోజులు సోమవారం, మంగళవారం, బుధవారం మాత్ర మే చేయడం జరుగుతుంది. "వ్యవహార సౌలభ్యం కోసం తగినంత చిల్లర నగ దు వెంట ఉంచండి." అని వ్యవసాయ అధికారి తెలియజేశారు.

యువకుడిని కాపాడిన అధికారులు

సహాయక బృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్న తహసిల్దార్

పీలేరు అక్టోబర్ 26 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా పీలేరు మండలం కాకులారం పల్లి పంచాయతీ కి చెం దిన గుండ్లూరు రవి కుమారుడు గుండ్లూరు కార్తీక్ బాలవారి పల్లి పంచాయతీ నాలే వాండ్ల పల్లికి తమ బంధువుల ఇంటికి వచ్చాడు శనివారం గార్గేయ నది లో నీళ్లు తక్కువ ఉండడంతో ద్విచక్ర వాహనంలో నది దాటుకుని వచ్చాడు అదే క్రమంలో ఇంటికి వెళ్లాలని ఉద్దేశంతో ఆదివారం ఉదయం ఐదు గంటలకు గార్గేయ నది దాటుతుండగా నీటి ప్రవాహం ఎక్కువ ఉండడంతో ద్విచక్ర వాహనంతో సహా నీళ్లలో గల్లంతయ్యాడు 500 మీటర్లు నీళ్లలో కొట్టుకుపోయి ఓ బండను గట్టిగా పట్టుకుని ఆ బండపైకి చేరుకున్నాడు. చరవాణి ద్వారా తమ కుటుంబ సభ్యులకి సమాచారం అందించాడు దాంతో అప్రమత్తమైన పీ లేరు తహసిల్దార్, సిఐ యుగంధర్ ఫైర్ సిబ్బంది పోలీసులు రెవెన్యూ సి బ్బంది రోప్ సహాయంతో ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా యువకుడ్ని కాపాడారు.

సోషల్ మీడియా కార్యదర్శిగా డి. శ్రీనివాసులు

పీలేరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సీపీ సోషల్ మీడి యా జిల్లా కార్యదర్శిగా నియోజకవర్గంలోని వా ల్మీకిపురం మండలం, గండబోయినపల్లి కి చెం దిన డి. శ్రీనివాసులు (శీను) నియమితుల య్యారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. డి. శ్రీనివాసులు ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డికి సన్నిహిత అనుచరుడిగా ఉ న్నారు. ఆయన గతంలో పీలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. తన కొత్త బాధ్యతలపై స్పందిం చిన శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానానికి హృదయపూర్వక ధన్యవా దాలు తెలుపుకుంటున్నాను. ఈ పదవిని నాకు అందించడంలో సహకరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి, అలాగే ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్‌రెడ్డికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు న్నాను.

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపాలి

ఎడ్యుకేషన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధ తుల్లో ప్రయివేటికరణ చేయడాన్ని ఆపాలని, ప్రభుత్వం ఆధ్వర్యంలో నే మె డికల్ కాలేజీలను నిర్వహించాలని వివిధ రాజకీయా విద్యార్థి యువజన సం ఘాల నాయకులు డిమాండ్ చేసారు. వైఎస్ర్ ప్రెస్క్లబ్‌లో వెనుకబడిన ప్రాం తాల అభివృద్ధి వేదిక జిల్లాకమిటి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సుబ్బారా యుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణ కాం గ్రెస్ పార్టీ నాయకుల సత్తారు బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసులు సిపిఐ ఎమ్మెల్ జిల్లా కార్యదర్శి ఓబయ్య డాక్టర్ అశోక్ లు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వల్ల బి కేటగిరీలో చీటీ వచ్చిన విద్యార్థి దాదాపు 13 నుంచి 15 లక్షల వరకు ఫీజు చెల్లించాల్సి వస్తుంది అన్నారు. రాబోవు రోజుల్లో పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఎంబీబీఎస్ చదవడం చాలా కష్టం అవుతుందన్నారు. మెడికల్ కళాశాలలు నడపడంభారమై వైద్యవిద్య కుంటు పడుతుందన్నారు. ప్రైవేట్ వ్య క్తులకు పెట్టుబడిదారులకు లాభం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో దేశంలో పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు రావడం చాలా కష్టం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు జయవ ర్ధన్ గోపి రాజేంద్ర ప్రశాంత్ నాగరాజు శివ నాగేంద్ర ఓబులేసు రాజేంద్ర లెలిన్ దాదాపీర్ లతో పాటు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా కా ర్యదర్శి ఆంజనేయులు ప్రభాకర్ రెడ్డి ప్రకాష్ మస్తాన్ పాల్గొన్నారు.

శభాష్ తహశీల్దార్ అంటూ హర్షం

పీలేరు అక్టోబర్ 26 ప్రభాతవార్త:

పీలేరు మండలం బాలం వారి పల్లి పంచా యతీ నూనె వాండ్ల పల్లి సమీపంలో ఆదివారం ఉదయం గార్గేయ నది దాటుతుండగా ఓ యు వకుడు ద్విచక్ర వాహనంతో సహా గల్లంతయిన ఘటన పీలేరు మండలంలో చోటుచేసుకుంది. పీ లేరు మండలం కాకులారం పల్లి పంచాయతీ కోళ్ల ఫారం గ్రామానికి చెందిన గుండ్లూరు రవి కుమారుడు గుండ్లూరు కార్తీక్ శనివారం సాయం త్రం బాలంవారి పల్లి పంచాయతీ నాలే వాండ్ల పల్లెకు తమ బంధువుల ఇంటికి వచ్చాడు. రాత్రి అక్కడే ఉన్నాడు. ఉదయం ఆదివారం తెల్లవారి జామున తమ గ్రామానికి ద్విచక్ర వాహనంలో బయలు దేరాడు. గార్గేయ నది దాటే క్రమంలో ఎగువ కురిసిన వర్షాల కారణంగా వాహ నంతో సహా గార్గేయ నదిలో గల్లంతయ్యాడు. సుమారు 100మీటర్లు పైగా నీళ్లల్లో కొట్టుకొని పోయాడు అక్కడ పెద్ద గుండు ఉండడంతో ఎలాగో పెద్ద బండ పైకి చేరుకొని చరవాణి సహాయంతో బంధువులకు సమాచారం అందిం చాడని పీలేరు పట్టణ అధ్యక్షులు దలవాయి సురేష్ కుమార్ రెడ్డి, అలియాస్ కంచి సూరి అన్నారు. సమాచారం అందుకున్న పీలేరు తహసీల్దారు శివకుమా ర్ అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందితో అప్రమత్తమై గల్లంతయిన యువకుడిని కాపాడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఈ కాలంలో ప్రమాదాలు జరిగినా చూసి చూడనట్టు తెలిసి తెలియనట్లు ఉం టారు. సమాచారం అందుకున్న పీలేరు తహసీల్దారు హుటాహుటిన తన వృ త్తిపరంగా మండల మెజిస్ట్రేట్ వృత్తి ధర్మాన్ని అనుసరించి యువకుడిని కాపాడిన ఘటన మండలంలో సంచలనం రేపిందన్నారు. సంబంధిత అధికా రులను అప్రమత్తం చేసి యువకుడి ప్రాణాలు కాపాడిన తహసీల్దారును చుట్టు పక్కనున్న గ్రామస్తులు శభాష్ అంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక మంలో పీలేరు అర్బన్ సీఐ యుగంధర్, పోలీస్, రెవిన్యూ, అగ్నిమాపక సి బ్బంది తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురుగేష్ వీఆర్వో నారా యణ సిబ్బంది నాగేంద్ర వీఆర్ఏల తోపాటు రిస్క్ టీం స్థానిక గ్రామస్తులు వైద్య సిబ్బంది అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సు ప్రమాద ఘటనకు ప్రభుత్వమే బాధ్యత

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త

కర్నూల్ సమీపంలోని చిన్నటేకూరు వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘటన ప్రమాదం కాదని కూటమి ప్రభుత్వ హత్యలేనని మాజీ ఎమ్మెల్యే వైసిపి రా ష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్ర సాద్ రెడ్డి విమర్శించారు. ఆదివారం తన నివాసంలో విలేకరులతో మాట్లా డుతూ 24న జరిగిన బస్సు ప్రమా దం ముమ్మాటికి కూటమి ప్రభుత్వ హత్యలు అని ఆరోపించారు. ఇందులో ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, ప్రభుత్వ అధికారుల నిరక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఎంతో హృదయ విధారకంగా జరిగిన సంఘటనలో ఏ1 ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏ2 ఎక్సైజ్ శాఖ మంత్రి, ఏ3 జాతీయ రహదారిపై బెల్ట్ షాపు నిర్వాహకుడు, ఏ4 ఎక్సైజ్ అధికారులు, ఏ5 రవాణా శాఖ అధికారులు, ఏ6 ప్రవేట్ ట్రావెల్స్ యజమాని, ఏ7 బస్సు డ్రై వర్, ఏ8 బైకర్‌ను ముద్దాయిలుగా చేర్చాలని డిమాండ్ చేశారు. టిడిపి నాయ కుల ధనార్జనకు సహకరించేందుకు పిచ్చలవిడిగా బెల్ట్‌షాపులు ఏర్పాటు చేసేం దుకు అనుమతి ఇచ్చిన అధికారులు, జాతీయ రహదారిపై సమయపాలన లే కుండా బెల్ట్ షాపు నిర్వాహిస్తే నియంత్రణ లేని ఎక్సైజ్ మంత్రి, ఫిట్నెస్ లేని బస్సును రవాణాకు అనుమతించిన అధికారులు, వీరందరినీ అజమాయిషీ చేయలేని ముఖ్యమంత్రి వీరంతా ఈ ఘటనలో బైకర్‌తో పాటు ముద్దాయిలే నన్న అభిప్రాయం ఆయన వ్యక్తం చేశారు. ఇంకా ప్రతి రోజు కంటికి కనిపిం చని ఈ మద్యం హత్యలు మరెన్నో జరుగుతున్నాయని వివరించారు. ఈ వి షయంపై డిజిటల్ బుక్‌లో పిర్యాదు చేశానని, వైసీపీ అధికారంలోకి రాగానే వీరిని దోషులుగా చేర్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పేదలకు వస్త్ర, అన్నదానం

ప్రొద్దుటూరు అక్టోబర్ 26, ప్రభాతవార్త

పట్టణంలోని ప్ర ముఖ గైనకాలజిస్ట్ పు న్నా సువర్ణ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నంద్యాల ఓబుల మ్మ దంపతుల చేతుల మీదుగా పేదలకు ఆది వారం వస్త్ర, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి దంపతులు మరియు మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలో పేదలకు అత్యంత తక్కువ ఫీజుతో వైద్యాన్ని అందిస్తూ రోగులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్న డాక్టర్ సువర్ణకు ఎమ్మెల్యే నం ద్యాల వరదరాజుల రెడ్డి నంద్యాల రాఘవరెడ్డిలో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా మానసాదేవి విగ్రహ ప్రతిష్ట

సిద్ధవటం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

భక్తులను ఆశీర్వదించిన పీఠాధిపతి కడప చెన్నై జాతీయ రహదారి కను మలోపల్లి గ్రామం లోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన మానసాదేవి ఆలయంలో ఆదివారం మానసా దేవి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగిం ది. ఈ కార్యక్రమానికి బ్రహ్మంగారిమఠం, తోట్లపల్లి అచలానంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి పలు విశిష్టమైన పూజా కార్యక్రమంలో పా ల్గొన్నారు ఈ సందర్భంగా పీఠాధిపతి విరజానందస్వామి మాట్లాడుతూ శాంతి స్వరూపిణి మానసాదేవి అమ్మవారిని పూజిస్తే అనుగ్రహం తప్పక లభిస్తుందని సిద్ధవటం మండలం ఎంతో ప్రసిద్ధిగాంచిందని శ్రీశైల దక్షిణముఖ ద్వారా గాం చిన ఈ ప్రదేశంలో మానసాదేవి విగ్రహ , ప్రాణ ప్రతిష్ట చేయడం శుభ పరి మాణం అని సకల శని గ్రహ, దోష నివారణ మరియు పలు సమస్యలతో బాధపడే వారు మానసాదేవి అమ్మవారిని మనశ్శాంతిగా భక్తితో పూజిస్తే అమ్మ వారి కటాక్షం లభిస్తుందని తెలిపారు ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య మా ట్లాడుతూ కార్తీక మాసాలలో అమ్మవారిని ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగిం దని మానసాదేవి ఆలయం మహా పుణ్యక్షేత్రంగా భక్తులకు అందుబాటులో వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య, నిత్య పూ జేశ్వర ఆలయ ఇంచార్జ్ ఈవో శ్రీధర్, పలువురు పీఠాధిపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ప్రజల సంతకాల సునామీ

తొండూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

తొండూరు మండలం గంగాదేవిపల్లిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది.వైఎస్సార్ పార్టీ తొండూరు మండలాధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రా రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యకర్తలు ఆదివారం రెండవ రోజు గ్రామంలో విస్తృతంగా సంతకాలు సేకరించారు. గ్రా మ ప్రజలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడాలని తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య హక్కును దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించింది. ఇవి ప్రజలకు వైద్యసేవలను చేరువ చేసిన మైలురాయిగా నిలిచాయి. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించడానికి ప్రయత్నించ డం ప్రజల ఆశయాలకు వ్యతిరేకం, ప్రజా ద్రోహం" అని ఆగ్రహం వ్యక్తం చేశా రు. ప్రజా స్పందనతో ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా వేగం అందుకుంటోందని, ప్రభుత్వ వైద్య విద్యను కాపాడే దిశగా పెద్ద ప్రజా సంకల్పంగా మారుతోందని వారు తెలిపారు. ప్రభుత్వ వైద్య విద్యను కాపాడటం అంటే ప్రజల ఆరోగ్య హ క్కును కాపాడటమే. ప్రజా సేవే పరమధర్మం" అనే భావనతో ప్రజలు ఐక్యమై ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.

పంచాయతీరాజ్ ఉపాధ్యక్షుడిగా శివారెడ్డి

తంబళ్లపల్లె అక్టోబర్ 26 ప్రభాతవార్త :

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పంచా యతీరాజ్ వింగ్ ఉపాధ్యక్షుడుగా తంబళ్ల పల్లె మండలం గోపిదిన్నె పంచాయితీ ఎర్ర గుండ్లపల్లి శివారెడ్డి ఎన్నికయ్యారు. ఆది వారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కా ర్యవర్గం విడుదల చేసిన పార్టీ సంస్థాగత పదవుల పంపిణీలో భాగంగా శివా రెడ్డి ఎంపికైనట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మండలంలో వైకాపా అభివృద్ధి కో సం పదవుల కోసం ప్రాకులాడకుండా నిస్వార్థంగా పనిచేసిన శివారెడ్డి కి పదవి దక్కడం హర్షనీయమని సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. శివారెడ్డి మా ట్లాడుతూ తనకు ఇచ్చిన పదవి కి న్యాయం చేస్తూ భవిష్యత్తులో వైకాపా బలో పేతానికి కృషి చేస్తానని ఇందుకు సహకరించిన మాజీ ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వా రకనాథ్ రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, వైకాపా సీనియర్ నేత రియల్ ట ర్ బెంగళూరు మల్లికార్జున రెడ్డిలతో బాటు సహకరించిన ప్రతి వైకాపా నాయ కులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

భారీ వర్షాలపై అప్రమత్తంగా వ్యవహరించండి

తంబళ్లపల్లె అక్టోబర్ 26 ప్రభాతవార్త :

మండలంలో గత నాలుగు రోజుల వరకు వస్తున్న భారీ వర్షాలకు జలాశయాలు నిండి మొరవ పోతున్నా యని ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ హెచ్చరించారు. ఆ దివారం ఆయన మండలంలోని జలాశయాల నీటి ఉ ధృతి, అక్కడ పరిస్థితులపై అధికారులను అడిగి తెలు సుకున్నారు. జలాశయాల నీటి ఉధృతి వద్దకు ప్రజలు తోబాటు ముఖ్యంగా చిన్నారులు వెళ్లకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. నీటి ప్ర వాహాలు ప్రమాదకరంగా ప్రవహించే చోట ప్రజలు, వాహనాల రాకపోకల పై నిఘా ఉంచి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నీటి జలాశయాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేయాలని అధికా రులకు సూచించారు.

కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులపై 59 కేసుల నమోదు

జిల్లా రవాణాశాఖ అధికారి కే.ప్రసాద్

రాజంపేట, అక్టోబర్26 ప్రభాతవార్త



ప్రైవేట్ బస్సు తనిఖీ దృశం

రాష్ట్ర రవాణా కమిషనర్ ఆదేశాల మేర కు జిల్లాలో గత రెండు రోజులుగా కాంట్రాక్ట్ క్యారేజి బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిం చినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భం గా మొత్తం 59 కేసులు నమోదు చేసి 1,54,100 రూపాయలు జరిమానా విధిం చినట్లు తెలిపారు. నిబంధనలు పాటించక పోవడంతో అగ్ని మాపక పరికరం లేకపో వడం, ప్రథమ చికిత్స పెట్టె లేకపోవడం, ప్రయాణికుల జాబితా నిర్వహించకపోవడం, అధిక చార్జీలు వసూలు చేయడం, ఎక్కువ వెలుతురుతో లైట్లు ఉపయోగించడం, అనుమతి పత్రం (పర్మిట్) లేకపోవడం మొదలైన కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.ఉల్లంఘనలు అరికట్టేం దుకు ఈ డ్రైవ్ మరికొన్ని రోజులు కొనసాగుతుందని ఆర్టీవో పేర్కొన్నారు.

ఎస్సీ సెల్ కార్యదర్శిగా పెంచలయ్య

సిద్ధవటం అక్టోబర్ 26 ప్రభాతవార్త

వైసీపీ అధిష్టానం అన్నమయ్య జిల్లా ఎస్సీ సె ల్ కార్యదర్శిగా కోటపాటి పెంచలయ్య నియమి స్తూ ఆదివారం ఆదేశాలు జారీ చేసింది. మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ పంచాయతీకి చెందిన కోటపాటి పెంచలయ్య ను అన్నమయ్య జిల్లా ఎ స్సీ సెల్ కార్యదర్శిగా నియమించేందుకు కృషి చేసిన రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి కి, రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిద్ధవటంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వైసీపీ రాష్ట్ర అధ్య క్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాబోయే రోజుల్లో ము ఖ్యమంత్రిని చేసేందుకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. 16 నెలలు నుంచి అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ ఇచ్చిన హామీలను తుం గలోకి తొక్కిందన్నారు. కూటమి ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో ప్రస్తుతం నకి లీ మద్యం మాఫియా జరుగుతోందని ఆయన ఆరోపించారు.

వాగులో వ్యక్తి గల్లంతు

బద్వేలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త

అట్లూరు మండలం ముత్తుకూరు గ్రామ సమీపంలో వాగులో కాలుజారిపడి వ్యక్తి గల్లంతు అయినట్లు తెలిసింది. గల్లంతైన వ్యక్తి బోడిశెట్టిపల్లె చెందిన 50 సంవత్సరాల ప్రభాకర్‌గా గుర్తించారు. గ్రామంలో వృద్ధ మహిళ చనిపోవడంతో సదరు వ్యక్తిని అంతిమయాత్రకు డప్పు వాయించేందుకు పిలిపించగా కార్యక్ర మం అనంతరం కాళ్లు కడుక్కునేందుకు వాగులో దిగగా ప్రమాదం చోటు చేసు కున్నట్లు తెలుస్తోంది. గల్లంతైన వ్యక్తి కోసం పోలీసులు, ఫైర్ సిబ్బంది వా గులో గాలింపు చర్యలు చేపట్టారు.

తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తాసిల్దార్ బి లక్ష్మీదేవి

వీరాపునయునిపల్లి ,అక్టోబర్ 26 ,ప్రభాత వార్త :

మండలంలోని ప్రజలు తుఫాన్ తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని తా సిల్దార్ బి లక్ష్మీదేవి కోరారు వీరపునయునిపల్లిలో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు ప్రజలు నదులు, వాగులు, లకు దూరంగా ఉండాలని తెలిపారు అదేవిధంగా శిథిలావస్థకుచేరుకున్న భవనాలకు దూరంగా ఉండాలని తెలిపారు అదేవిధంగా మట్టిమిద్దెలలో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉం డాలని కోరారు అవసరమైతే ప్రజలు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి తగిన సహాయమును పొందవచ్చునని ఆమె తెలిపారు అదేవిధంగా పులివెందుల ఆర్డీ వో ఆఫీసు నందు కూడా కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలి పారు. తుఫాన్ బాధితులు భాష 9160709639, దొరబాబు విఆర్వో 7702553957 లకు సంప్రదించవలెనని తెలిపారు

జంగం సంక్షేమ సంఘం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

పీలేరు అక్టోబర్ 26 ప్రభాతవార్త:

కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా, కాకినాడ జంగం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొ న్న ఆంధ్రప్రదేశ్ జంగం సంక్షేమ సంఘం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వాసు నూరి చంద్రశేఖర్ ఈ సందర్భంగా, పలు జంగం కుటుంబ సభ్యులను కలిసి, వారి యొక్క సమస్యలు మరియు సలహాలను తెలుసుకోవడం జరిగిందని ఆ యన అన్నారు. ఈ సమస్యలన్నీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత ఐటీ, మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. అలాగే, తూ ర్పు గోదావరి జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్‌ని వ్యక్తిగ తంగా కలిసి, బీసీలకు సరైన సహాయ సహకారాలు అందించాలని కోరడం జరి గిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జంగం కుల పెద్దలు పూతి కోటేశ్వరరా వు, వినయ్ భూషణ్, శ్రీ చప్పిడి గంగాధరం, నాగేశ్వరరావు, ఓం నమశివా య, మూర్తి, రాంబాబు, సూరిబాబు మరియు రమేష్ పాల్గొన్నారు.

నకిలీ మద్యం కేసులో మరో ఇద్దరి అరెస్టు

మదనపల్లె క్రైమ్ అక్టోబర్ 26 ప్రభాతవార్త.

జిల్లాలోని ములకలచెరువు నకిలీ మద్యం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో ఇద్దరు నింది తులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ఏ15 బాలాజీ, ఏ20 సుదర్శన్‌లను బెంగళూరులో అదుపులోకి తీసు కున్నారు. అరెస్టు చేసిన నిందితులను తంబలపల్లి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాల మేరకు వారిని మదనపల్లె సబ్‌జైలుకు తరలించారు. అరెస్టు అయిన ఇద్దరు ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ఏ1 జనార్దన్ రావుకు స్పిరిట్ సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

మంత్రిని కలసిన పీలేరుగా ఇంచార్జ్ దినేష్

పీలేరు అక్టోబర్ 26 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమం దలి చైర్మన్‌గా ఎన్నికైన జనసేన పార్టీ నాయకులు కొట్టేసాయి ప్రమాణస్వీకా రానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెం ద్ల మనోహర్ పాల్గొన్నారు. అందులో భాగంగా పీలేరు నియోజవర్గం నుండి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బెజవాడ దినేష్, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ యా ర్డ్ డైరెక్టర్‌లు కలప రవి, గోళ్ళ కిషోర్ నాయుడు మంత్రిని ప్రత్యేకంగా కలిసి శాలువాతో సత్కరించి గౌరవప్రదంగా కలిశారు. ఆయన సానుకూలంగా స్పం దించి నియోజవర్గంలో పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నాయకులు కార్యకర్తలు కలిసి జనసేన పార్టీను ముందుకు తీసుకు వెళ్లడానికి కృషి చేయా లని ఆయన కోరారు.

రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు

పులివెందుల అక్టోబర్ 26, ప్రభాతవార్త :

మండలంలో 2025 రబి సీజన్లో శనగ పంట సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 25 శాతం సబ్సిడీతో శనగల కోసం రైతు సేవా కేం ద్రాలలో

జనాభా ప్రాతిపదికన గిరిజనులకు అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించాలి

మదనపల్లె క్రైమ్, అక్టోబర్ 26 ప్రభాతవార్త.

రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, అసెంబ్లీలో వారికి ప్రాతినిధ్యం కల్పించాలని గిరిజన ప్రజా సమాఖ్య (జిపిఎస్) జాతీయ అధ్యక్షుడు, మాజీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. మదనపల్లె మున్సిపల్ టౌన్ హాల్‌లో ఆదివారం గిరిజన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ మైదాన ప్రాంత గిరిజనులకు అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని లక్షలాది మంది గిరిజనులకు ఇప్పటికీ కూడు, గూడు, నీడ, రేషన్ కార్డు, ఆధార్ కార్డు వంటి కనీస గుర్తింపు పత్రాలు లేక ప్రభుత్వ సంక్షేమ ఫలాలకు దూరమవుతున్నారనన్నారు. గిరిజన జాతీయ అభివృద్ధికి ప్రభుత్వాలు కేటాయించే నిధులు దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరపున ప్రాతినిధ్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను సహించేది లేదని గిరిజన సంఘాల నేతలు తీర్మానం చేశారు. ఎస్టీలలో ప్రధానంగా సుగాలి, చెంచు, ఎరుకల, యానాది, నక్కల వంటి అనేక జాతులు ఉన్నప్పటికీ సరైన సమాన ప్రాతినిధ్యం లేదన్నారు. రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయంగా మన్యం ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేయటం వలన మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతోందన్నారు. 1962 నుండి 1967 వరకు జరిగిన ఎన్నికల్లో జిల్లాలను ఒక యూనిట్‌గా తీసుకొని రిజర్వేషన్లు అందించడం వలన మైదాన ప్రాంతాల్లోని కదిరి, కావలి, మాచర్ల, జగ్గయ్యపేట వంటి నాలుగు అసెంబ్లీ స్థానాలకు రిజర్వేషన్ కల్పించి గిరిజనులు చట్టసభలో ప్రాతినిధ్యం వహించారు. అయితే 1967లో పాలనా విధానాల్లో మార్పులు వచ్చి రాష్ట్ర యూనిట్‌గా తీసుకోవడం వలన గిరిజన రిజర్వేషన్లు ఏజెన్సీ ప్రాంతాలకే పరిమితమై, మైదాన ప్రాంత

గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందనన్నారు. 2026 సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాసనసభ స్థానాలు 175 నుంచి 225కు పెంచనున్న నేపథ్యంలో, కొత్తగా ఏర్పాటు కానున్న నియోజకవర్గాలలో జిల్లా యూనిట్ గా తీసుకొని ప్రాతిపదికన తమకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రస్థాయిగా ఉద్యమించడంతోపాటు రాబోవు ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు దీటుగా తామే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయడానికి వెనకాడ బోమ్మన్నారు. మైదాన ప్రాంత గిరిజనులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో ప్రాతినిధ్యం లభించేలా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని గిరిజన ప్రజలకు పిలుపునిచ్చారు. జాతి భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉద్యమించాలని, ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గిరిజన ప్రాంతంలోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. వివిధ గిరిజన సంఘాల ముఖ్య నాయకులు, మేధావులతో నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగునాయక్, విశ్వనాథ్‌నాయక్, మునీంద్రనాయక్, మూడే ప్రసాద నాయక్, లక్ష్మ నాయక్, చిన్న రాయుడు, మునిస్వామి, నరసింహ నాయక్, మంగునాయక్, సురేంద్రనాయక్, హనుమంతునాయక్, భాస్కర్ నాయక్, ఎరుకుల రామాంజి, గిరిజన నేతలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఉపాధ్యాయ వృతి పవిత్రమైనది : ఎమ్మెల్యే

ఉపాధ్యాయులను సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా డిఎస్‌సికి ఎంపికైన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సన్మానించారు. నియోజకవర్గంలోని 153మంది ఉపాధ్యాయులను దుశ్శాలవ, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఇందులో భాగంగా యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 16వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసి కూటమి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తాజ్‌మస్రూర్, ఎంఈఓలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, పద్మావతమ్మ, నారాయణ, ఆంజినేయులు, హెచ్ఎంలు సుబ్బారెడ్డి, పఠాన్ మహమ్మద్‌ఖాన్, కూటమి నాయకులు నవీన్‌చౌదరి, భారతినాయుడు, వేంపల్లి రాజ, రాదమ్మ, పులి మహాలక్ష్మి, బెల్లె ప్రసాద్, జీవి.నాయుడు, రిటైర్డు ఎంఈఓ రెడ్డప్ప, యూటిఎఫ్, ఎస్‌టియూ, రూటా నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త

స్థానిక నెహ్రూరోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో రెండవ రోజు ఆదివారం భాగ్యనగర్ కాలని లో విద్యార్థిని, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎల్. నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. అలాగే కళాశాల ప్రెసిడెంటు జి. సుదర్శన రెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడ వృక్షాలతోనే ఆధారపడి వుందని, వృక్షాలను మనము రక్షిస్తే అవి మానవ మనుగడను రక్షిస్తాయని తెలిపారు. అలాగే ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ వి. రామలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు కె. నాగరాజ,ఎస్.పి. యాసిన్ మరియు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నెల్లూరు జిల్లా పెంచలకోన పెనుశి లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం నందు దేవుని మొక్కకున్న ఎమ్మెల్యే డా దాసరి సుధ. ఈ కార్యక్రమంలో మాజీ డిడిసి బ్యాంకుచైర్మన్ ఝాన్సీ, ఆమె భర్త మరియు డాక్టర్ దాసరి శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి డాక్టర్ విభాగం మరియు రొండా డ మాధవరెడ్డి మాజీ డైరెక్టర్, మరియు మున్సిపల్ వైస్ కార్యదర్శి గోపాల్ మరియు పి ఎ హరిప్రసాద్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

పట్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటే తమ లక్ష్యం

పులివెందుల అక్టోబర్ 26, ప్రభాత వార్త :

పట్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రత్యేక ఏర్పాటే తమ కులస్థుల లక్ష్యం అని ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్ద పోతుల హనుమంత రాయుడు, సంఘం అధ్యక్షులు వేముల ఎంపీపీ చల్లా వెంకట నారాయణలు ఆదివారం పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పట్రా ప్రగతి సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆదివారం పులివెందులలోని రాణి తోపు ఎదురుగా ఉన్న శుభం కళ్యాణ మండపం నందు సమీక్ష సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా 25 లక్షల జనాభా కలిగి ఉన్నాం అని,తమ కులస్థులు వివిధ వృత్తుల్లో జీవిస్తున్నారు అని, గతంలో తమ కులస్థులు ఓసి జాబితాలో ఉండే వారు అని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తమ కులస్థులను గుర్తించి బిసి ఏ జాబితాలో చేర్చడం జరిగింది అని, దాని ద్వారా చాలామంది ఉన్నత చదువులు చదవడం జరిగిందన్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో బిసి లకి పెద్ద పీట వేయడంతో తమ కులస్థులు చాలా మంది ఎంపీపీ లుగా, జడ్పిటిసి లుగా,సర్పంచ్ లుగా , యంబిసి డైరెక్టర్లుగా పదవులు చేపట్టారన్నారు. ఇప్పుడు ఇంతటితో ఆగకుండా తమకులస్తులకి చట్ట సభల్లో అవకాశం కల్పించాలని వారు రాజకీయ పార్టీలను కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, ఎవరైతే తమ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ తో పాటు చట్టసభలలో అవకాశం కల్పిస్తారో వారికి మాత్రమే తమ కులస్తులు రాబోయే ఎన్నికల్లో మద్దతు తెలుపుతామన్నారు. అనంతరం అఖిల భారత పట్రా ప్రగతి సంక్షేమ సంఘం

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు హనుమంత నాయుడు

అధ్యక్షుడు గా మల్లిఖార్జున, సురేష్,వెంకట రామప్ప, చిన్న,ఎల్ ఐ సి రమణ, వీరప్ప లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు,పెద్దలు గౌరవ అధ్యక్షులు రామకృష్ణ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్,జిల్లా అధ్యక్షులు లక్ష్మి నారాయణ,కొండ నారాయణ, లోకేష్, గోసుల గంగులయ్య,నంద్యాల గొడ్డువెలుగుల రవీంద్ర, నరసింహ, గౌరవ అధ్యక్షులు విజయన్ నాయుడు, సాయి రామ్,కడప జిల్లా అధ్యక్షులు గంగినాయుడు,బ్రహ్మ నాయుడు,రాష్ట్ర కమిటీ సభ్యులు శోభన బాబు, రామ కృష్ణ, తలుపుల రవీంద్రరెడ్డి, లోకేష్, రామమోహన్, శరత్, సాగర్, జి నగల చంద్ర, పాపయ్య, వెంకటరమణ, రాజయ్య, సుధాకర, సుబ్బా నాయుడు, ప్రవీణ్, దామోదర నాయుడు,మునిస్వామి,రాజేంద్ర నాయుడు, రామాంజనేయు లు బృందావనం,పోతినెని రాము,సుబ్బు,నాగేశ్వర్ రావు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పట్రా కులస్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ శతాధిక కవి సమ్మేళనం

మదనపల్లె, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీరామ కళ్యాణ మండపం నందు ఆదివారం 158వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 38 ప్రపంచ, 8 అవార్డులు సాధించిన కళావేధిక ఛైర్మెన్, కళారత్న కత్తిమంద ప్రతాప్‌కుమార్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరిభూషనం, జాతీయ కార్యదర్శి డాక్టర్ జి.పార్థసారధి, గౌరవ సలహాదారుడు డాక్టర్ మునిగోపాల్‌క్రిష్ణ, ధనలక్ష్మి, జిల్లా అధ్యక్షులు మంజు ప్రదీప్, కోఆర్డినేటర్ మోహన్‌వల్లి, కన్వీనర్ అశోక్‌కుమార్‌ల ఆధ్వర్యంలో 153 జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్‌మునిగోపాల్ క్రిష్ణ వృధ్యరక్షితి రక్షితం కవితను చదివి వినిపించారు. అనంతరం డాక్టర్ మునిగోపాలక్రిష్ణను ఘనంగా శాలువతో సన్మానించి జ్ఞాపిక ప్రసంశాపత్రాలను అందజేశారు. అన్నమయ్య జిల్లా స్తాయిలో జరిగిన శతాధిక కవిసమ్మేళనం విజయవంతమైందని పలువురు తెలిపారు.

మాట్లాడుతున్న మునిగోపాల్‌క్రిష్ణ

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

బద్వేల్ , అక్టోబర్ 26, ప్రభాతవార్త

బిజీవేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం 1వ యూనిట్ తరపున దత్తత గ్రామమైన చిన్నకేశంపల్లెలో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపులో ఐదవ రోజు, యూనిట్ 1 సమన్వయకర్త డా. యమ్. దొరస్వామినాయక్,50 మంది వాలంటీర్లతో గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ భూమి మీద జీవించే ప్రతి జీవికి చెట్లు ఏదో ఒక రూపంలో అవసరమోతాయి. ప్రత్యేకించి మానవుని జీవన మనుగడ చెట్ల మీద ఆదారపడి కొనసాగుతుందన్నారు. ప్రాణ వాయువు దగ్గర నుంచి, సకాలంలో వర్షాలు కురవడా నికి, వాయు కాలుష్యం నుండి రక్షణ పొందడానికి ఇలా అనేక విదాలా చెట్లు సహాయపడుతాయి. అందుకే పచ్చని చెట్లుప్రగతికి మెట్లు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు యన్. యస్. యస్ సమన్వయ కర్త డా. యమ్. దొరస్వామి నాయక్, వాలంటీర్ విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్తీక వనభోజనంను జయప్రదం చేయాలి

నవంబర్ 9న సత్య హైవే టౌన్షిప్లో వనభోజనాలు

బద్వేల్ అర్బన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలోని నవంబర్ 9 వ తారీఖున నెల్లూరు హైవే రోడ్డు లోని సత్య హైవే టౌన్షిప్ లో బద్వేల్ యావత్తు ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో శ్రీ ఆర్యవైశ్య చతుర్థ కార్తీక వనభోజనం మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదివారం సాయంత్రం పలువురు వనభోజనాల కమిటీ ఆర్గనైజర్స్ అవసరమైన ఏర్పాట్లను పరిశీలించేందుకు అక్కడికి చేరుకున్నారు, కార్తీక మాసం పురస్కరించుకొని నవంబర్ 9న ఆదివారం అంగరంగ వైభవంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం కార్తీక వనభోజన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పలువురు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు చర్చించుకొని అవసరమైన మౌలిక వసతుల గురించి పలువురుతో మాట్లాడుకోవడం జరిగింది, పలువురు ఆర్యవైశ్యుల సహాయ సహకారాలతో వనభోజనా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు 9న ఆదివారం నిర్వహించే ఆర్యవైశ్య కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమానికి బద్వేల్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా విశేష సంఖ్యలో తరలివచ్చి మహా శివునికి అభిషేకంలో పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమం పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కె,వి సుబ్బారావు వల్లంకొండు వెంకటరమణ,పత్తి నాగేంద్రప్రసాద్, తుమ్మలపెంట సురేష్ బాబు, చెవుల వెంకటేశ్వర్లు,తులసి వెంకట శివ నారాయణ, పబ్బతి చంద్రశేఖర్, పబ్బతి సత్యనారాయణ, సి,వి నాగేశ్వరరావు తోపాటు పలువురు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తెలియచేశారు, ఈ కార్యక్రమంలో సేవా కమిటీ సభ్యులు పైడిమర్రి బాబు, చిందుకూరి శివకుమార్, రాజేష్ గ్రంధి నాగార్జున తోపాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ తగదు

పులివెందుల అక్టోబర్ 26 ప్రభాత వార్త :

మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం తగదని అందుకు నిరసనగా వైకాపా ఆధ్వర్యంలో ప్రైవేటీకరణ అడ్డుకునేందుకు ఉద్యమం చేపడుతామనీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం పులివెందుల పట్టణంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుంచి చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , మాజీ మార్కెట్ చైర్మన్ గూటూరు చెన్నప్ప, వార్డు ఇన్చార్జులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలు యుటిఎఫ్‌కే సాధ్యం

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:

విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు యుటిఎఫ్ కే సాధ్యమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం పోరుమామిళ్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇతర ఉపాధ్యాయ సంఘాలలో పనిచేస్తున్న నాయకులు యుటిఎఫ్‌లో చేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం యుటిఎఫ్ నిరంతరం పోరాటాలు సాగిస్తున్నదన్నారు. పోరాటాల ద్వారా ఎన్నో సౌకర్యాలను ఉపాధ్యాయ లోకానికి సాధించిపెట్టిన ఘనత యుటిఎఫ్ కే దక్కుతుందన్నారు. పాలకులు ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల చిన్న చూపును చూస్తున్నారన్నారు. రాబోయే కాలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేపడతామన్నారు. పోరుమామిళ్ల ప్రాంతంలో యుటిఎఫ్ బలమైన సంఘంగా కొనసాగుతుందని, ఇప్పుడు యుటిఎఫ్‌లో చేరుతున్న నాయకుల వల్ల మరింత బలమైన సంఘంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇతర ఉపాధ్యాయ సంఘాలలో మండల స్థాయి నాయకులుగా కొనసాగుతున్న కొందరు నేతలు తమ సంఘాలలోని పదవులకు రాజీనామా చేసి యుటిఎఫ్‌లో చేరారు. ఇతర ఉపాధ్యాయ సంఘాలకు చెందిన నేతలతో పాటు, మెగా డీఎస్సీలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు యుటిఎఫ్‌లో చేరారు. పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాలకు చెందిన ఈ.విజయభాస్కర్, కె.గంగరాజు, డి.లక్ష్మీప్రసన్న, ఎస్.కె.మెహతాజ్, కె.ప్రవీణ్ సాగర్, ఎం.శ్రీనివాసులు, జి.ఓబయ్య, డి.ఉమాదేవి, ఎస్.కె.మున్వర్ హుస్సేన్, ఆర్.బాలయ్య, జి.అనిల్, వి.రవీంద్ర తదితరులు యుటిఎఫ్‌లో చేరారు. యుటిఎఫ్‌లో చేరిన నాయకులకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ లో చేరిన నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఇతర ఉపాధ్యాయ సంఘాలలో పనిచేస్తున్న తాము యుటిఎఫ్ సిద్ధాంతాల పట్ల, విధానాల పట్ల ఆకర్షితులమై చేరామన్నారు. ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పట్ల రాజీలేని సమరశీల పోరాటాలు చేస్తున్న యుటిఎఫ్ లో చేరడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు కుర్రా చెన్నయ్య, సి.వి.రమణ ఎస్.ఎజాస్ అహ్మద్, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కె.ప్రసాద్, జిల్లా మాజీ కార్యదర్శి కె.జోజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమణమూర్తి, బి.ఈశ్వరరావు, మహబూబ్ బాషా, జి.బాల ఓబయ్య, బి.భాస్కర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్ గౌడ్, కొండయ్య, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా ఓబిసి అధ్యక్షునికి సన్మానం

సన్మానిస్తున్న దృశ్యం

మదనపల్లె, అక్టోబర్ 26 ప్రభాతవార్త :

సౌత్ ఇండియా ఓబిసి అధ్యక్షునిగా ఎన్నికైన రాష్ట్ర కురబ సంఘ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులను ఆదివారం అనంతపురంలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపిని కలసి ఇటీవల విజయవాడలో జరిగిన ఓబిసి చర్చలు గురించి వివరించారు. ఓబిసి డిమాండ్లపై పార్లమెంటరీలో చర్చించాలని తెలియజేశారు. పార్లమెంటు హౌస్‌లో ఓబిసిలకి చట్టసభల్లో, అదే విధంగా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, బిసి మహిళలకు సబ్‌కోటా కింద 50శాతం రిజర్వేషన్లపై చర్చించారు. భవిష్యత్తులో ఓబిసిలకు హక్కుల కోసం తాను సంపూర్ణంగా సహకరిస్తానని ఎంపి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజా, సోము, లింగమూర్తి, అనీల్, విఠల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లక్కినేని అమృత్ కుమార్ కు ప్రతిభ అవార్డు

బద్వేల్ అర్బన్, అక్టోబర్ 26 ,ప్రభాతవార్త

మండలంలోని కొత్తచెరువు గ్రామానికి చెందిన డా. ఏపీజె అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డు 2025కు ఎంపికయ్యారు. దక్షిణాది రాష్ట్రాల ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఈ అవార్డును ప్రకటించారు.గుంటూరుజిల్లా కలెక్టర్ ఆఫీస్ ప్రాంగణం లోని రెవిన్యూ కళ్యాణ మండపం లో జరుగుతున్న అబ్దుల్ కలాం జన్మదిన ఉత్సవాల సందర్భంగా ఈ జాతీయ అవార్డు ను అందుకునున్నారు. విద్యా, ఆరోగ్య మరియు సామాజిక రంగ0లో, అయన చేసిన విశిష్ట సేవలకు గాను మరియు ప్రతిభ గల పేద విద్యార్థులకు అయన అందిస్తున్న స్వీయ ఆర్థిక ప్రోత్సాహకాలను గుర్తించి నిర్వాహకులు ఈ అవార్డుకు ఆయన్ను ఎంపిక చేసారు. ప్రస్తుతం హైదరాబాద్ లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం లో శాఖ అధిపతి గా మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ఆయన గ్నతలో తన పదవికి రాజీనామా చేసి 2009 లో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికలల్లో బద్వేల్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్తిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.వివిధ రంగాల్లో అయన చేసిన కృషికి గాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రెసిడెన్సియల్ సామాజిక సేవ అవార్డు మరియు భారత ప్రధాని నరేంద్రమోడీ జాతీయ ఐక్యతా అవార్డులను, 2025 జులై నెలలో కేంద్ర మంత్రివర్యులు డా. జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

విరూపాక్ష దేవాలయ ప్రహరి గోడ నేలమట్టం

సుండుపల్లె, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

మండలపరిధిలోని పీలేరు పక్కన ఉన్న శ్రీ వీరుపాక్షేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా దేవాలయ ప్రహరి గోడ కూలిపోయింది రాజంపేట అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ తన మిత్రబృందంతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ ఆలయ సేవకులతో మాట్లాడుతూ పురాతనమైన ప్రహరీ గోడ దాదాపు 300 మీటర్ల వరకు పూర్తి స్థాయిలో కూలిపోయింది మిగిలిన గోడ కూడా అక్కడక్కడ స్వల్పంగా దెబ్బతిందని అన్నారు. ఈ విశాయనికై సంబంధిత శాఖ అధికారులు ద్వారా ఎన్డీయే కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు తగిన నిధులు మంజూరు విడుదల చేపించి అన్ని రకాలుగా దేవాలయం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.

గల్లంతైన వృద్ధురాలి శవం లభ్యం

రాజుపాలెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెళ్లాల గ్రామ సమీపంలో శనివారం కుందూ నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన గొంగటి నాగ మునెమ్మ (76) అనే వృద్ధురాలి శవం ఆదివారం లభ్యమైనది. పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం వారి బంధువులకు ఆమె మృత దేహాన్ని అప్పగించినట్లు ఎస్సై కత్తి వెంకటరమణ తెలిపారు. ఆదివారం ఉదయం నుండి ప్రొద్దుటూరు అగ్నిమాపక అధికారులు, సిబ్బందితో కలిసి పోలీసులు కుందూ నదిలో గాలింపు చర్యలు చేపట్టగా వెళ్లాల, పగిడాల గ్రామ మధ్యలో వృద్ధురాలి శవంను గుర్తించి బయటకు తీ